17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,9 మే 2024


# ఓటర్ల సౌకర్యార్థం వీల్ చైర్స్ ఏర్పాటు - ఎంపిడిఓ



**అల్లవరం మేజర్ న్యూస్ :** బుధవారం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ కార్యదర్శులు ఇంజినీరింగ్ సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ ప్రదేశంలో కనీసం 1 చక్రాల కుర్చీ ఉండేలా చూసుకోవాలన్నారు. అల్లవరం మండలంలో 39 స్థానాల్లో 64 పోలింగ్ కేంద్రాలు, 25 చక్రాల కుర్చీలు అందుబాటులో ఉంచామని, మిగిలిన 14 భట్నవిల్లి నుంచి తీసుకురావాలని కార్యదర్శులను ఆదేశించారు. ఓటర్ స్లిప్‌లు మరియు గైడ్‌ల పంపిణీ వేగవంతం చేయాలని, పోలింగ్ స్టేషన్ల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఎన్నికల కోడ్ ని అమలు చేయడం మరియు పోలింగ్ స్టేషన్ల నుండి 100/200 మీటర్లు లోపు ఎన్నికల కోడ్ ని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. మంగళవారం కుండపోత వర్షం దృష్ట్యా పోలింగ్ స్టేషన్‌ల వద్ద కనీస సదుపాయాల రీవెరిఫికేషన్, పోలింగ్ స్టేషన్‌లకు అప్రోచ్ రోడ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి/రిటర్నింగ్ అధికారి నెం.44 అమలాపురం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలను ఆలస్యం చేయకుండా పాటించాలని సెక్రెటరీలకు తెలపడం జరిగింది. అందరూ తమ ఎన్నికల విధులకు పంపిణీ కేంద్రం/ రిసెప్షన్ సెంటర్/ పోలింగ్ బూత్‌లలో సమయానికి హాజరు కావాలని ఎంపిడివో తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఈఓఆర్డీ ఎన్.సత్యనారయణ, పంచాయతీ కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారయణ, శ్రీనివాస్, రామచంద్ర మూర్తి, వీరబాబు, మృదుల, జ్యోతి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సంతోష్, వెంకటేష్, హరి, శ్రీదేవి, దివ్య హాజరయ్యారు.





# తునిలో జనసేన కూటమికి అపూర్వ స్పందన

## - వినూత్న ప్రచారాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్న దేవు మధు వీరేష్

**తుని,మేజర్‌న్యూస్ :** తుని నియోజకవర్గంలో జనసేన టిడిపి, బిజెపి, కూటమికి అపూర్వ స్పందన లభిస్తుంది. కాకినాడ పార్లమెంటు జనసేన తుని నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న దేవు మదు వీరేష్ వినూత్న ప్రచారాలతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.దేవుమధు వీరేష్ ప్రతిరోజు ఉదయం వేళ చేపడుతున్న గుడ్ మార్నింగ్ జనసేనకు అనూహ్య స్పందన లభిస్తుంది.

తుని పట్టణం రైల్వే స్టేషన్ వద్ద, గొల్ల అప్పారావుసెంటర్ వద్ద కాకినాడ పార్లమెంటు తుని నియోజకవర్గ ఇన్చార్జ్ గుడ్ మార్నింగ్ జనసేన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్కు గ్లాస్ గుర్తుపైన, తుని ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి యనమల దివ్య కు సైకిల్ గుర్తు పైన ఓటు వేసిఅఖండమెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వెళ్లినపలువురు ఓటర్లు ఓటు వేసేందుకు తుని రైల్వే స్టేషన్ వద్దకు చేరుకోగా... వారందరినీ దేవు మధు వీరేష్ ఆప్యాయంగా పలకరించి ఆహ్వానించారు. రాష్ట్రంలో కూటమివిజయంతథ్యమని,తుని నియోజక వర్గంలో జనసేనకు అపూర్వ స్పందన లభిస్తుందని, విజయం తమదేనని దేవు మధు వీరేష్ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తుని పట్టణం 17 వార్డు మొగసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మధు వీరేష్ ఇంటింటా జనసేన ప్రచారం నిర్వహించారు. తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఎంపీగా విజయం సాధిస్తే కాకినాడ జిల్లా అభివృద్ధి చెందుతుందని, కూటమి విజయం విజయం సాధిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,వాటర్‌లో విజ్ఞతతో ఆలోచించి కూటమికి ఓటు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు అజయ్ సురేష్, నవీన్, సాయి,శివ,వీరాస్వామి, చేరన్, నాగేంద్ర భాస్కర్, ఉదయ్,స్వర్గ,వి.నవీన్,చరణ్, ఆదిత్య,మోక్ష, హరి, సతీష్,లక్ష్మి,వీరసాయి, సుభాష్ మరియు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అసమర్ధత పాలనలో రాష్ట్రం అధోగతి

## - మువ్వా శ్రీనివాస్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నాశనం అయిందని అరకు పార్లమెంట్ అధికారిప్రతినిధి మువ్వశ్రీనివాస్ అన్నారు. సార్వత్రికఎన్నికల నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో అరకుపార్లమెంట్ అధికారి ప్రతినిధి మువ్వ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రోజురోజుకు కూటమి జోరు పెరిగిపోతుంది.

కూటమి విజయమే ధ్యేయంగా ప్రతిరోజు, నిత్యం ప్రజలతో ఉంటూ, వైసిపి పాలనలో వారు అనుభవించిన కష్టాలను మువ్వా శ్రీనివాస్ తెలుసుకొని టీడీపీ పార్టీ అండగా ఉంటుందని, టీడీపీ అధినేత నారా చంద్రబాబు గెలుపు ఖాయమని, అన్ని వర్గాల ప్రజలకు కూటమి ద్వారా న్యాయం జరుగుతుంది అని భరోసా ఇచ్చారు. కూటమి అభ్యర్థులైన అరకు బీజేపీ ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం నియోజవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయానికి కాంక్షిస్తూ బుధవారం ఎటపాక ఎస్సీ కాలనీలో మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అసమర్థత పాలనతో ఈ రాష్ట్రం చీకట్లోకి వెళ్లిపోయిందని, జగన్మోహన్ రెడ్డి అనే రాక్షసుడి పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు మీ ఓటు ద్వారా ఆయనకు బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని, సమర్థవంతమైన నాయకుడ్ని మీరే ఎన్నుకోవాలి అని, గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టే నాయకుడైన చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మజీ జడ్పిటిసి కొరియర్ రవికుమార్, గ్రామపంచాయతీ సర్పంచ్ కారంవెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు మూడే సతీష్ కుమార్ నాయక్, టీడీపీ నాయకులు తుర్రం సూర్యం, కోడి కాంతారావు,పసుపులేటిరాంబాబు,పెద్దినేని వెంకటేశ్వరరావు, ఊకె ముత్తయ్య, మువ్వా రాము, గోసుల వీర్రాజు పాల్గొన్నారు.

# జి.రమణికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.రమణి సిద్ధాంత వ్యాసం "ఫార్ములేషన్ డెవలప్‌మెంట్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ మైక్రోస్పాంజ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్ ఆఫ్ సెలెక్టడ్ నోవల్ థెరప్యూటిక్ ఏజెంట్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది. జి.రమణి తన సిద్ధాంత వ్యాసాన్ని గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రొఫెసర్ డా.ఏ.ప్రమీలా రాణి మరియు గుంటూరులోని ప్రియదర్శిని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ & రీసెర్చ్ ప్రొఫెసర్ డా.ఎన్.శ్రీకాంత్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించా రు.డా.ఎన్.శ్రీ కాంత్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# చందుర్తిలో వంగా గీత ఎన్నికల ప్రచారం



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం చందుర్తి గ్రామంలో బుధవారం ఉదయం నుండి స్థానిక నాయకుడు కోనేటి పెద్దకాపు ఆధ్వర్యంలో పిఠాపురం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా విశ్వనాథం వైయస్సార్ పార్టీ శ్రేణులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు గీత ప్రసారానికి బ్రహ్మరథం పడుతూ పువ్వుల వర్షం కురిపించారు. మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథం మాట్లాడుతూ చందుర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. చెందుర్తిలో అక్కడక్కడ మిగిలి ఉన్నటువంటి మట్టి రోడ్లను సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మీకు అందుబాటులో ఉంటూ మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని పిఠాపురం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గీతా విశ్వనాథం ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట చందుర్తి ఉపసర్పంచ్ కోనేటి పెద్దకాపు, కుక్క సుబ్బారావు, వల్లూరి ఏసుబాబు, తంగెళ్ల నాగబాబు, పిల్లా లాజర్, కామేశ్వరరావు, పినక కోటన్న, ముద్దపాటి పాపారావు, పలువురు కార్యకర్తలు, నాయకులు, మహిళలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ కే మా సంపూర్ణ మద్దతు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు డివిజన్‌లో దళితుల మద్దతు రాష్ట్ర మాలమహానాడు ఆదేశాలు మేరకు, వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికే మా సంపూర్ణ మద్దతూ అని చింతూరు మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు దేగల వంశీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు దళిత ద్రోహి అని, కులాలు మధ్య చిచ్చు పెట్టడం చంద్రబాబుకే సాధ్యం అని, రానున్న ఎన్నికల్లో కూటమిని ఓడించడమే మా బాధ్యత అనీ ఈ సందర్భంగా అన్నారు. చంద్రబాబుకు అధికారం ఉన్నాక రాష్ట్రములో దళితులు గుర్తుకు రాలేదని, అధికారం పోయాక దళితులు గుర్తుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ మాల మహానాడు అధ్యక్షుడు దేగల వంశీ, మాచర్ల సురేష్, అల్లాడి సంతోష్, పిన్నబోయిన సుధీర్, దేగల శివయ్య, వెంకటేశ్వర్లు, దేగల సాయి, ప్రశాంత్ దేగల, చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు ద్రోహం చేసిన వైసీపీని గద్దె దింపాలి

## - కూటమి అభ్యర్థులకు మద్దతు పలికిన ముస్లింలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** సీఏఏ, ఎన్నార్సీలకు పార్లమెంట్లో మద్దతు ఇచ్చి మైనార్టీల ఓట్లు కోసం నా మైనార్టీలు అంటూ ముస్లింలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మభ్యపెడుతున్నారని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ విమర్శించారు. బీజేపీ ప్రవేశపెట్టిన పౌరసత్వం సవరణ బిల్లుకు మద్దతునిచ్చి ఇప్పుడు మాట మారుస్తూ ఎన్డీఏ కూటమి పార్టీలను ముస్లింలకు బూచిగా చూపిస్తున్నారని షరీఫ్ ఆరోపించారు. ముస్లింల పక్షాన నిలబడి ఏ అన్యాయం జరగకుండా అండగా నిలబడే దమ్మున్న నాయకుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అని ధీమా వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం టిడిపి కూటమితోనే సాధ్యమని షరీఫ్ తెలిపారు. బుధవారం అమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన ఉమ్మడి మైనార్టీ నాయకులతో జరిగిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో జగన్ రెండు నాల్కల ధోరణి అవలంభిస్తున్నారని, నా మైనార్టీలు అంటూ కపట ప్రేమ నటిస్తున్నారన్నారు. ముస్లింలపై జగన్‌కు అంత ప్రేమే ఉంటే వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు ముస్లిం రిజర్వేషన్ పై సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకోమని ఎందుకు చెప్పలేకపోయారని ఆయన విమర్శించారు. మైనార్టీల సంక్షేమ పథకాలు తొలగించిన జగన్..మైనార్టీలకు అండగా నిలబడతానని 2019లో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నీ తుంగలో తొక్కారని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు పాలనలో ముస్లింలకు ఇచ్చే 12 రకాల సంక్షేమ పథకాలను జగన్ ఎత్తివేశారని, చివరకు రంజాన్‌కు ఇచ్చే రంజాన్ తోఫా కూడా తీసివేసిన నమ్మకద్రోహి జగన్ అన్నారు. ముస్లిం యువతకు చేయూతనిందించే సబ్సిడీపై ఇచ్చే కార్పోరేషన్ రుణాలు ఎత్తివేసి అన్యాయం చేశారని, ముస్లింలకు పవిత్ర స్థలాలైన మసీదుల మరమ్మత్తులకు గ్రామీణ ప్రాంతాలకు రూ.15,000 పట్టణాలు, నగరాల్లో ఉన్న మసీదులకు రూ.25 వేలు ఇచ్చే లబ్ధిని కూడా తొలగించి ముస్లింలకు ద్రోహం చేశారన్నారు. ముస్లిం వివాహాలకు సంబంధించి గతంలో టీడీపీ ప్రభుత్వం అందించిన దుల్హన్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు అనేక నిబంధనలతో అర్హులకు కూడా లబ్ధి అందకుండా మోసం చేశాడని మండిపడ్డారు. ఇలా అన్ని విషయాల్లోనూ ముస్లింలను దగాచేసిన ఈ అరాచక వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంతోనే ముస్లింలకు న్యాయం జరుగుతోందని అమలాపురం పార్లమెంట్ అభ్యర్థిగా గంటి హరీష్ మాధుర్‌ను, పార్లమెంట్ పరిధిలోని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మహమ్మద్ బషీర్, అమలాపురం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అమీర్, రాజోలు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్ రహీం, రామచంద్రపురం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మీర్ ఖాసీం హుస్సేన్ బాబు, తెలుగుదేశం పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాజా షరీఫుద్దీన్, టిడిపి నాయకులు షేక్ జహంగీర్, మహమ్మద్ మోబిన్, జనసేన అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మహబూబ్ షరీఫ్, మహమ్మద్ షఫీ ఉల్లా, మహమ్మద్ మునవర్ షేక్ కరీముల్లా బాబా తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పాలక, ప్రతిపక్ష పార్టీలు రాష్టానికి ప్రత్యేక హెూదా అంశంపై ప్రజలకు హామీ ఇవ్వాలి-కర్నాకుల



**జగ్గంపేట, మేదర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, ప్రగతిశీల మహిళా సంఘం( స్త్రీ విముక్తి) ,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(విజృంభణ), అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర ఏప్రిల్ 14వ తేదీ నాడు మొదలై ఈనెల 5వ తేదీ వరకు సాగి శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడు గ్రామంలో ముగిసింది. విజయవంతంగా సాగిన జన చైతన్య యాత్ర సందర్భంగా ఐదు ప్రజా సంఘాలు తరపున ఏపీఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నేతృత్వంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ నెల్లూరు జిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడు గ్రామం వరకు సాగిన జన చైతన్య యాత్ర ద్వారా అనేక జిల్లాలు ,మండలాలు,పర్యటించిన క్రమంలో అనేక ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చేయని అన్నారు. జన చైతన్య యాత్రను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి , మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరికీ విప్లవ అభినందనలు తెలియజేశారు. ప్రత్యేక హెూదా, విభజన చట్టంలోని హామీల అమలు, విశాఖ ఉక్కు ,విశాఖకు రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్ట్, రాజధాని వంటి అంశాలను అన్ని రాజకీయ పార్టీలు గాలికి వదిలేసి నన్ను గెలిపించండి..! నన్ను గెలిపించండి..! అంటూ ఎన్నికల ప్రసారాలు విస్తృతంగా జరుపుతున్నారని విమర్శించారు. ప్రజలు ఓట్లు అడగడానికి వచ్చిన నాయకులను ఈ అంశాలపై నిలదీయాలని, లిఖితపూర్వకంగా హామీ ఇవ్వమని ప్రజలు అడగాలని అన్నారు. అంతేకాకుండా నెల్లూరు జిల్లాలో ముంపు గ్రామాల సమస్య, కృష్ణాజిల్లాలోని తీర ప్రాంతంలో పొలాల్లో ఉప్పు మేట్ల సమస్య, పశ్చిమగోదావరి జిల్లా తమ గ్రామాలను ఆదివాసి గ్రామాలుగా ప్రకటించాలని ఆదివాసుల సమస్య, పాలకవర్గ పార్టీలకు చెందిన భూకబ్జాదారులు ఆదివాసుల భూములను కబ్జా చేయడం, కొల్లేరు సరస్సు కాలుష్యం సమస్య, తూర్పుగోదావరి జిల్లాలోని పేదలు నివసిస్తున్న భూములలో ఇల్ల పట్టాల సమస్య, తొండంగి కొత్తపల్లి మండలాల్లో తీరా గ్రామాల్లో కాలుష్య కారక పరిశ్రమల సమస్య , శ్రీకాకుళం జిల్లాలోని జీడిపిక్కల గిట్టుబాటు ధర సమస్య లు , గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతాంగ సమస్య, మరియు మౌలిక అభివృద్ధి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇన్ని సమస్యలు ఉంటే పాలకవర్గ పార్టీలు ఈ సమస్యలన్నీ గాలికి వదిలేసి ఈ రాష్ట్రానికి తీవ్ర అన్యాయాన్ని చేసిన నరేంద్ర మోడీ చేతిలో కీలుబొమ్మలుగా మారారు అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ మతాన్ని అడ్డుపెట్టుకుని దేశ సంపదను అంబానీ ఆదాని వంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. అధిక ధరలు, అధిక పన్నుల భారం, నిరుద్యోగం, అణిచివేత, నిర్బంధం వంటి అనేక సమస్యలను దేశ ప్రజలు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. పాలకవర్గ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ఒక మాట గెలిచిన తర్వాత మరో ఒక మాట మాట్లాడడం పరిపాటిగా మారిందన్నారు.ఇటువంటి తరుణంలో ప్రజలు తమ భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. ఓట్లు కోసం వచ్చిన నాయకులను నిలదీయాలని, తమ సమస్యలు పరిష్కారం కోసం పీడిత వర్గ ప్రజలు కులాలకి, మతాలకి అతీతంగా ఐక్యం కా వాలని, ఎన్నికలలో డబ్బు, మద్యం, కులం మతం వంటి ప్రలోభాలకు గురికాకుండా చైతన్యవంతం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ సహాయ కార్యదర్శి కడితి సతీష్, ఏఐఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశెట్టి సురేష్, డాన్ శీను తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలు దేశానికి నష్టం

## - గిడుగు రుద్రరాజు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురంలో రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు పాత్రికేయుల సమావేశంలో ఎన్‌డిఏ తీరును ఎండగట్టారు. బుధవారం ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మోడీ విధానాలు దేశానికి నష్టం అన్నారు. లెఫ్ట్ ఐడియాలాజీ కలిగిన పవన్ ఎన్‌డిఏ తో జతకట్టడం విడ్డురం తెలిపారు నోటా కంటే తక్కువ ఓట్లు వున్న బిజిపి కి 6 ఎంపి స్థానాలు ఇవ్వడం మరింత దారుణం అని గిడుగు అన్నారు. కేంద్రానికి పలు బిల్లులకు మద్దతు ఇచ్చిన వైసీపీ కూడా దోషే అన్నారు. పాత్రికేయుల సమావేశం లో అమలాపురం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జంగా గౌతమ్, అమలాపురం కాంగ్రెస్ అభ్యర్థి అయితాబత్తుల సుభాషిణి, ముమ్మిడివరం అభ్యర్థి పాలేపు ధర్మారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబీ, సీపీయం నాయకులు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.


# ఈవీఎంలకు పటిష్ట భద్రత

## - ఆర్వో జె.వెంకటరావు ఆదేశం- ఏర్పాట్లు పరిశీలన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పోలింగ్ అనంతరం ఈవీఎంలను భద్రపరి చేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు బుధవారం ఆదేశించారు. నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఇతర అధికారులతో కలిసి జేఎన్‌టీయుకే ఆవరణలోని సివిల్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లను సందర్శించారు. సిటీ పరిధిలో 234 పోలింగ్ బూత్‌లలో జరిగే ఓటింగ్ అనంతరం మే 13వ తేదీ సాయంత్రం ఈవీఎంలను తరలించే జేఎన్‌టీయుకే వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను అధికారులతో కలిసి సమీక్షించారు. ఆయా పోలింగ్‌స్టేషన్ల నుంచి తీసుకువచ్చే ఈవీఎంలు, ఇతర సామాగ్రి కోసం 15 రిసీవింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసే అంశంపై చర్చించారు. వాటికి పటిష్ట భద్రత కల్పించడంతోపాటు అక్కడ విధుల్లో ఉండే ఎన్నికల ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కల్పించాల్సిన సౌకర్యాలపై ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈ రమేష్‌బాబు, ఇతర అధికారులు ఉన్నారు.

# కాకినాడ బార్ అసోసియేషన్‌లో మొదలైన ఎన్నికల సందడి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ బార్ అసోసియేషన్లో ఎన్నికల సందడి మొదలైంది. తొలిరోజు పలు పోస్టులకు 13 మంది నామినేషన్ వేశారు. అధ్యక్ష పదవికి ప్రస్తుతం అధ్యక్షుడుగా పనిచేస్తున్న ముత్తింటి విశ్వేశ్వరరావు నామినేషన్ వేశారు. అలాగే కార్యదర్శికి చెక్క శ్రీనివాసరావు నామినేషన్ వేశారు.

పదవ తేదీన పరిశీలన పూర్తి చేసి 11వ తేదీ ఉపసంహరణకు గడువు ఇచ్చారు. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌గా తుమ్మలపల్లి పన్నాగ రామ చంద్రశేఖర వ్యవహరిస్తున్నారు.

## ఐదవ రోజు కొనసాగిన పోస్టల్ బ్యాలెట్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** :పెద్దాపురం నియోజకవర్గం (39)కు సంబంధించి 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌ను 54 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని ఆర్వో కార్యాలయం ఒక ప్రకటనలో భాగంగా తెలిపింది. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ తీరును ఆర్వో జె.సీతారామారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఆర్వోలు కె.వి.పద్మావతి తదితరులు ఉన్నారు.

## టిడిపి తరపున విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఆయుర్వేదిక్ డాక్టర్ జవాన్ ఖాన్



**కూడవరం, మేజర్ న్యూస్** : కూనవరం మండలంలోని వివిధ గిరిజన గ్రామాల్లో నిమ్మలగూడెం ఆయుర్వేదిక్ డాక్టర్ జమాల్ ఖాన్ విస్తృతంగా పర్యటిస్తున్నారు గిరిజన గ్రామాలలో గిరిజన భాషలో మాట్లాడుతూ గిరిజనుల మన్ననలు పొందుతున్నారు. మీ గ్రామాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అనే భరోసా గిరిజన గ్రామాలకు కల్పిస్తున్నారు . వరదల సమయంలో నిర్వాసితుల అందరికీ అనేక రకాల సహాయం అందించిన విషయం ఈ ప్రాంత ప్రజలు ఆయనను మరచిపోలేదు. అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన 31 కుటుంబాలను జబాల్ ఖాన్ తెలుగుదేశం పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ నీటి కోసం ఇబ్బంది పడుతున్న గ్రామాలకు మంచి నీరుబోర్లు సొంత ఖర్చులతో చేయిస్తానని తెలిపారు. చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర అభివృద్ధి చెందాలని ఆయన గిరిజనులు కోరారు. ఈ కార్యక్రమంలో పోలవరం టిడిపి నాయకులు ఎడవల్లి భాస్కరరావు మండల టిడిపి అధ్యక్షులు ప్రకాశరావు ప్రధాన కార్యదర్శి అప్పారావు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయం సాధిస్తున్నామనే తెదేపా కార్యకర్తలు దాడి

- అభ్యర్థిసైతం గొడవలో ఉన్నారు
- దాళిత మహిళపై దాడికి దిగడం దారుణం
- మీడియాతో మాట్లాడిన వైసీపీ అభ్యర్థి తానేటి వనిత

**గోపాలపురం,మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో తాము విజయం సాధిస్తున్నామనే అక్కసుతోనే తమపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడికి ఒడిగట్టారని గోపాలపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత ఉద్ఘాటించారు. నియోజకవర్గంలోని నల్లజర్లలో మంగళవారం అర్ధరాత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ కార్యకర్తలపై దాడికి తెగబడ్డారని అన్నారు. నల్లజర్ల మండలంలో ప్రచారం ముగించుకుని గ్రామంలోని సుబ్రహ్మణ్యం అనే నాయకుడి ఇంటి వద్ద భోజనాలు చేస్తున్న సమయంలో సుమారు 50 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి తమ కార్యకర్తలపై తొలుత రాళ్ల దాడికి దిగారని ఆరోపించారు. అనంతరం కుర్చీలు పగులగొట్టారని చెప్పారు. అక్కడితో ఆగకుండా వైసీపీ




నాయకుడు సుబ్రహ్మణ్యం కారును కూడా ధ్వసం చేశారని చెప్పారు. ఈ దాడిలో ముగ్గురు కార్యకర్తలు గాయాల పాలయ్యారని చెప్పారు. దాడికి సంబంధించిన దృశ్యాలన్నీ సీసీ ఫుటేజుల్లో రికార్డు అయ్యాయని తెలిపారు. తమను ప్రజలు ఆదరించడంతో, తాము విజయానికి దగ్గరవుతున్నామని తెలిసి కడుపు మంటతోనే ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. దళిత మహిళగా ఉన్న తనపై దాడి చేయడం అమానవీయమైన ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ గ్రామం వెళ్లినా ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని అది చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. ప్రచారం చేయడం ప్రతి అభ్యర్థి హక్కని..ఓటర్లు ఎవర్ని ఆదరిస్తే వాళ్లే గెలుపొందుతారని దానికి గొడవలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు తమ వారిపై దాడిచేస్తున్న సమయంలో అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు కూడా దగ్గరే ఉన్నారని ఆరోపించారు. ఈ ఘటనపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. ద్వారకాతిరుమల మండలం లో వైసీపీ శ్రేణులతో కలిసి వనిత నిరసనలు తెలిపారు. ముళ్ళపూడి బాపిరాజు అరాచకం నశించాలి, మద్దిపాటి వెంకటారాజు అరాచకం నశించాలి అంటూ ఫ్లకార్డులతో ఆందోళన చేశారు.

## వరి కోతలకు కూలీల సమస్య లేకుండా చర్యలు - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ సహాయకులకు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా నిన్న కురిసిన భారీ వర్షానికి వరి పంట పరిస్థితి పై వ్యవసాయ సహాయకులను ప్రశ్నించగా ఎటువంటి నష్టం సంభవించలేదని తెలిపారు. వరి కోతలు ఇంకా సుమారు 600 ఎకరాల్లో జరగాలి అని ఐతే ఎక్కువ భాగం మెషీన్స్ ద్వారా జరుగుతుందని తెలిపారు. రైతులకు కూలీల సమస్య లేకుండా గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, పని దినాలు తగ్గిపోకుండ చూసుకోవాలని, జాబ్ కార్డు ఉన్నవారు అడిగితే పని కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏపిఓ శ్రీను బాబు, టి.ఎ.అనిల్, ఆపరేటర్ లు నాగేశ్వరరావు, లక్ష్మి, జె.ఏ. సుబ్బలక్ష్మి , వ్యవసాయ సహాయకులు గణేష్, విజయ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఏర్పాటు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ప్రతీ పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని 53-రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు నిర్వహణకు సంబంధించి బియల్ఓ లు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం రిటర్నింగ్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన 399 పోలింగ్ కేంద్రాలలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి రెండు వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏ విధంగా ఉపయోగించాలో పూర్తిస్థాయిలో శిక్షణ పొంది పూర్తిస్థాయిలో అవగాహనతో ఉండాలని పోలింగ్ బూత్ స్థాయి అధికారులకు ఆయన తెలియజేశారు. తీసుకున్న వెబ్ కాస్టింగ్ కెమెరాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసి ఎన్నికల అనంతరం తిరిగి హ్యాండ్ వార్ చేయాలని ఆయన తెలిపారు. వెబ్ కాస్ట్ కెమెరాలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. వెబ్ కెమెరాలు శిక్షణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని బూత్ స్థాయి అధికారులను రిటర్నింగ్ అధికారి కోరారు. 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఏ.కృష్ణ జ్యోతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విగ్నేష్, నగేష్, వీఆర్వోలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పోలింగ్ బూత్ అధికారులు పాల్గొన్నారు.

## అనపర్తి నియోజకవర్గ అభ్యర్థులు

అనపర్తి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా 040-అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన చిహ్నాలు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యం.మాధురి సోమవారం సాయంత్రం తెలిపారు. 040-అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు - కేటాయించిన చిహ్నాలు

1.ఎల్లా శ్రీనివాసరావు-భారత జాతీయ కాంగ్రెస్-హస్తం
2.కొల్లం శ్రీను-బహుజన సమాజ్ పార్టీ- ఏనుగు
3.రామకృష్ణారెడ్డి నల్లమిల్లి-భారత జనతా పార్టీ-కమలం
4.డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి-యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ-సీలింగ్ ఫ్యాన్
5.కొవ్వూరి శివానంద రెడ్డి-అఖిల భారతీయ జనసంఘ్-సితార
6.గంగాధర లింగం- జై బీమ్ రావు భారత్ పార్టీ- కోటు
7.షేక్ సర్థార్ హుస్సేన్-లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ- బావి
8.చెల్లె శ్రీను-స్వతంత్ర-కుండ
9.పులగం సూర్రెడ్డి-స్వతంత్ర-గ్యాస్ సిలిండర్
ఉపసంహరించుకున్నవారు లేరు.

## రాజమహేంద్రవరం నియోజకవర్గ అభ్యర్థులు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా 050-రాజమహేంద్రవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన చిహ్నాలు మున్సిపల్ కమీషనర్ రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.దినేష్‌కుమార్ సోమవారం సాయంత్రం తెలిపారు. 050- రాజమహేంద్రవరం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు - కేటాయించిన చిహ్నాలు

1.ఆదిరెడ్డి శ్రీనివాస్-తెలుగుదేశం-సైకిల్
2.బోడా వెంకట్-భారత జాతీయ కాంగ్రెస్-హస్తం
3.మార్గాని భరత్ రామ్-యువజన శ్రామిక రైతే కాంగ్రెస్ పార్టీ-సీలింగ్ ఫ్యాన్
4.సురేఖ పరమల-బహుజన సమాజ్ పార్టీ-ఏనుగు
5.బి.కృష్ణ చైతన్య-జై భారత్ నేషనల్ పార్టీ-బ్యాటరీ టార్చి
6.మేడా శ్రీనివాస్-రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ - గాజుగ్లాసు
7.యనమదల మోహన్‌బాబు-పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా-టెలివిజన్
8.వేమన గణేష్-జనవాహిని పార్టీ- ఉంగరం
9. వంగూరి విజయసత్య-లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ-బావి
10.బేతాల వెంకటేశ్వరరావు-స్వతంత్ర-విజిల్
ఉపసంహరించుకున్నవారు ఆదిరెడ్డి భవాని - స్వతంత్ర

## గోపాలపురం నియోజకవర్గ అభ్యర్థులు

**గోపాలపురం, మేజర్ న్యూస్** : సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా 066-గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన చిహ్నాలు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.ఎల్.శివజ్యోతి సోమవారం సాయంత్రం తెలిపారు. 066- గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు
- కేటాయించిన చిహ్నాలు

1.తానేటి వనిత-యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ -సీలింగ్ ఫ్యాన్
2.భారతరావు సిర్రా-బహుజన సమాజ్ పార్టీ-ఏనుగు
3.మద్దిపాటి వెంకటరాజు-తెలుగుదేశం-సైకిల్
4.సోడదాసి మార్టిన్ లూథర్-భారత్ జాతీయ కాంగ్రెస్-హస్తం
5.పెనుమాక వెంకటరత్నం-జాతీయ జనసేన పార్టీ-పెన్ స్టాండ్
6.బాతుల వేణు-ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-సింహం
7.శ్రీనివాసరావు ములగాల-జై భారత్ నేషనల్ పార్టీ-బ్యాటరీ టార్చి
8.దొడ్డిగర్ల నాగార్జున-స్వతంత్ర-టివి రిమోట్
9.ముక్కపల్లి వెంకటరమణ-స్వతంత్ర-రంపం
10.రాపాక హరీష్ కుమార్-స్వతంత్ర-గౌను
ఉపసంహరించుకున్న వారు
జొన్నకూటి బాబాజీరావు-స్వతంత్ర

## కొవ్వూరు నియోజకవర్గ అభ్యర్థులు

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా 054-కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన చిహ్నాలు స్పెషల్ సబ్ కలెక్టరు కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.ఎల్.శివజ్యోతి సోమవారం సాయంత్రం తెలిపారు. 054- కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు - కేటాయించిన చిహ్నాలు

1.అరిగెల అరుణకుమారి-భారత జాతీయ కాంగ్రెస్-హస్తం
2.తలారి వెంకట్రావు-యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ -సీలింగ్ ఫ్యాన్
3.ముప్పిడి వెంకటేశ్వరరావు-తెలుగుదేశం-సైకిల్
4.బొంతా శ్యామ్ రవిప్రకాష్-లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ-బావి
5.ముప్పిడి శేఖర్‌బాబు-నవరంగ్ కాంగ్రెస్ పార్టీ-బక్కెట్
6.శేఖర్ బాబు కొయ్య-రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ - గ్లాస్ టంబ్లర్
7.ఉబా శ్రీకాంత్-స్వతంత్ర-కరెంట్ స్థంభం
8.కమల ఆరుగొలను-స్వతంత్ర-ప్రెజర్ కుక్కర్
9.కొక్కిరిపాటి చినబాబు-స్వతంత్ర-గ్యాస్ సిలిండర్
10.తాతపూడి ప్రవీణ్-స్వతంత్ర-బ్యాట్
11.బొంతా కిషార్-స్వతంత్ర-విజిల్
ఉపసంహరించుకున్నవారు-బిఎస్‌పి

## నిడదవోలు నియోజకవర్గ అభ్యర్థులు

నిడదవోలు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా 055-నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన చిహ్నాలు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్.వి.రమణ నాయక్ సోమవారం సాయంత్రం తెలిపారు. 055-నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు
- కేటాయించిన చిహ్నాలు

1.గుమ్మాపు చిత్రసీను-బహుజన సమాజ్ పార్టీ-ఏనుగు
2.పెద్దిరెడ్డి సుబ్బారావు-భారత్ జాతీయ కాంగ్రెస్-హస్తం
3.జి.శ్రీనివాస్ నాయుడు-యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ-సీలింగ్ ఫ్యాన్
4.కస్తూరి సత్యప్రసాద్-ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-సింహం
5.కొట్టియడ దుర్గ-జాతీయ జనసేన పార్టీ-పెన్‌స్టాండ్
6.కంచర్ల దుర్గేష్-నవరంగ్ కాంగ్రెస్ పార్టీ-బక్కెట్
7.కందుల దుర్గేష్-జనసేన పార్టీ-గ్లాసు టంబ్లర్
8.పులమల వీరభద్రం-జై భారత్ నేషనల్ పార్టీ- బ్యాటరీ టార్చి
9.ముక్కామల అన్నవరప్రసాద్-భారతీయ పిరమిడ్ పార్టీ-టెలివిజన్
10.అరిగెల సత్యవరప్రసాద్-స్వతంత్ర-పండ్లబుట్ట
11.వెంకటేశ్వర నాయుడు గిద్దా-స్వతంత్ర-కరెంటు స్థంభం
12.శ్రీనివాస నాయుడు గిద్దా-స్వతంత్ర-హాకీ & బాల్
ఉపసంహరించుకున్నవారు కృష్ణతేజ కందుల-స్వతంత్ర

## రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ అభ్యర్థులు

**రాజమహేంద్రవరం రూరల్ , మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా 051-రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన చిహ్నాలు జాయింట్ కలెక్టరు, రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్.తేజ్‌భరత్ సోమవారం సాయంత్రం తెలిపారు. 051- రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు
- కేటాయించిన చిహ్నాలు

1.కొండపల్లి సూరిబాబు-బహుజన సమాజ్ పార్టీ-ఏనుగు
2.గోపాలకృష్ణ చెల్లుబోయిన-యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ-సీలింగ్ ఫ్యాన్
3.గోరంట్ల బుచ్చియ్య చౌదరి-తెలుగుదేశం-సైకిల్
4.బాలేపల్లి మురళీధర్-భారత జాతీయ కాంగ్రెస్-హస్తం
5.దుగ్గిరాల శ్రీదేవి-భారత చైతన్య యువజన పార్టీ-గన్నా కిసాన్
6.మన్నవ రఘురామ్-జై భారత్ నేషనల్ పార్టీ-బ్యాటరీ టార్చి
7.చింతలపాటి పవన్‌కుమార్-స్వతంత్ర-వజ్రం

## రాజానగరం నియోజకవర్గ అభ్యర్థులు

**రాజానగరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా 049-రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన చిహ్నాలు రెవెన్యూ డివిజనల్ అధికారి రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గరిటర్నింగ్ అధికారి ఏ.చైత్రవర్షిణి సోమవారం సాయంత్రం తెలిపారు. 049- రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు - కేటాయించిన చిహ్నాలు

1.జక్కంపూడి రాజా-యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ -సీలింగ్ ఫ్యాన్
2.ముంద్రు వెంకట శ్రీనివాస్-భారత జాతీయ కాంగ్రెస్-హస్తం
3.రవికుమార్ ఎల్లామిల్లి-బహుజన సమాజ్ పార్టీ-ఏనుగు
4.కొత్తపల్లి భాస్కరరామం-రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్-గ్యాస్ సిలిండర&
5. బత్తుల బలరాము కృష్ణ తండ్రి గంగారావు -జనసేన పార్టీ-గ్లాసు టంబ్లర్
6.బత్తుల బలరామ కృష్ణ తండ్రి రామారావు బత్తుల -జాతీయ జనసేన పార్టీ-పెన్ స్టాండ్
7.బత్తుల బలరామ కృష్ణ తండ్రి శ్రీనివాసరావు బత్తుల -నవరంగ్ కాంగ్రెస్ పార్టీ-బక్కెట్
8.మద్దా వెంకట్రావు-ఇండియా ప్రజా బందు పార్టీ-బాకా
9.పి.సత్యనారాయణ-జై భారత్ నేషనల్ పార్టీ-బ్యాటరీ టార్చి
10. ఆనంద కుమార్ బర్రె-స్వతంత్ర-బీరువా
11.కుసుమే గాంధీ-స్వతంత్ర-స్టూల్
12.బత్తుల వెంకటలక్ష్మి భర్త సత్యమూర్తి-స్వతంత్ర-రూమ్ కూలర్
ఉపసంహరించుకున్నవారు బత్తుల బాలబ్రహ్మం-స్వతంత్ర
బత్తుల వెంకటలక్ష్మి భర్త బలరామకృష్ణ-స్వతంత్ర

## రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా 08-రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల వివరాలు వారికి కేటాయించిన చిహ్నాలు కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి , రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డా.కె.మాధవీలత సోమవారం సాయంత్రం తెలిపారు. 08-రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థులు - కేటాయించిన చిహ్నాలు

1.గణేశ్వరరావ పరమట-బహుజన సమాజ్ పార్టీ-ఏనుగు
2.గిడుగు రుద్రరాజు-భారతీయ జాతీయ కాంగ్రెస్-హస్తం
3.డాక్టరు గూడూరి శ్రీనివాస్-యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ-సీలింగ్ ఫ్యాన్
4.దగ్గుబాటి పురంధేశ్వరి-భారతీయ జనతా పార్టీ-కమలం
5.బత్తుల బలరాము కృష్ణ-నవరంగ్ కాంగ్రెస్ పార్టీ-బక్కెట్
6.మేడా శ్రీనివాసరావు-రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ -గ్లాస్ టంబ్లర్
7.మోహనరావు శింగులూరి-జై భారత్ నేషనల్ పార్టీ-బ్యాటరీ టార్చి
8.జల్లి బాలనవీన-స్వతంత్ర-టెలిఫోన్
9.బొమ్మనబోయిన వివిఎస్‌ఆర్ మూర్తి-స్వతంత్ర-బ్యాట్స్‌మెన్
10.భానుచందర్ కురువేళ్ళ-స్వతంత్ర-క్యాలీఫ్లవర్
11.డాక్టరు మెడిసి రత్నారావు అలియాస్ వినయ్-స్వతంత్ర-గరాటు
12.సాళోపంతుల రాఘవేంద్రరావు-స్వతంత్ర-సిసిటివి కెమెరా

## గుడ్ మార్నింగ్ జనసేన...

-వినూత్న ప్రచారంతో మధు వీరేష్
-టీటైం ఉదయ్‌కి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం



**తుని, మేజర్ న్యూస్** : తుని నియోజకవర్గంలో గుడ్ మార్నింగ్ జనసేన అంటూ కాకినాడ ఎంపి కూటమి అభ్యర్థి టీటైం ఉదయ్, తుని అసెంబ్లీ అభ్యర్థిని యనమల దివ్య లకు ఓటు వేసి ఆఖండ మేజారిటీ ఇవ్వాలని వినూత్న ప్రచారంలో భాగంగా బుధవారం తుని రైల్వే స్టేషన్ వద్ద తుని నియోజకవర్గ ఇంచార్జ్ దేవు మధు వీరేష్ ,జనసేన నాయకులు ,వీర మహిళలు ఓటర్లను కలుస్తు అర్థించారు. దేవు మధు వీరేష్ ప్రతిరోజు ఉదయం వేళ చేపడుతున్న గుడ్ మార్నింగ్ జనసేనకు అనూహ్య స్పందన లభిస్తుంది. తుని పట్టణం రైల్వే స్టేషన్ వద్ద, గొల్ల అప్పారావు సెంటర్ వద్ద కాకినాడ పార్లమెంటు తుని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవ్ మధు వీరేష్ గుడ్ మార్నింగ్ జనసేన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాసుకు గ్లాస్ గుర్తుపైన, తుని ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి యనమల దివ్య కు సైకిల్ గుర్తు పైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వెళ్లిన పలువురు ఓటర్లు ఓటు వేసేందుకు తుని రైల్వే స్టేషన్ వద్దకు చేరుకోగా... వారందరినీ దేవు మధు వీరేష్ ఆప్యాయంగా పలకరించి ఆహ్వానించారు. రాష్ట్రంలో కూటమి విజయం తథ్యమని, తుని నియోజకవర్గంలో జనసేనకు అపూర్వ స్పందన లభిస్తుందని, విజయం తమదేనని దేవు మధు వీరేష్ ధీమా వ్యక్తం చేశారు.తుని పట్టణం 17 వార్డు లో మొగసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేసారు.ఈ కార్యక్రమంలో అజయ్ సురేష్ ,నవీన్,సాయి,శివ,వీరస్వామి, చేరన్, నాగేంద్ర, భాస్కర్ ,ఉదయ్,దుర్గ,ఆదిత్య, మోక్ష, హరి, సతీష్, లక్ష్మీ,వీరసాయి, సుభాష్‌లు పాల్గొన్నారు.





# కిర్లంపూడి మండలంలో బైక్ ర్యాలీతో ముమ్మరంగా టీడీపీ ఎన్నికల ప్రచారం

కిర్లంపూడి, మేజర్ న్యూస్ : మండే ఎండను సైతం లెక్కచేయకుండా జగ్గంపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ చైతన్య రథం పై కిర్లంపూడి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవరం గ్రామంలో ప్రారంభించి కృష్ణవరం చేరుకున్న నెహ్రూ కు అధిక సంఖ్యలో మహిళలు నిరాజనాలు పలికి పాదయాత్రగా గ్రామం అంతా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బూరుగుపూడి, సోమరాయణం పేట, పాలెం, గోనెడ, తామరాడ, శృంగారాయుని పాలెం, ఎస్ తిమ్మాపురం, భూపాలపట్నం, గెద్దనాపల్లి, వేలంక గ్రామాల్లో బైక్ ర్యాలీ చేసుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ తో పాటు కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, ఆరేటి ప్రకాష్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వారి పర్యటనకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు పెద్దపీట వేస్తారన్నారు. అర్హులైన ప్రతీ పేదవానికి ఇళ్లస్థలాలను మంజూరు చేసి ఇళ్లు కట్టిస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచితే తాము పెంచబోమని తెలిపారు. చదువుకునే విద్యార్థులకు సంవత్సరానికి రూ.15వేలు ఇస్తారన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమంతో ప్రజలకు మంచి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థి నన్ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాసును గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు



పెద్దాపురం డివిజన్‌లో 11 మండలాల పరిధిలో మంగళవారం ఉదయం నుండి బుధవారం ఉదయం వరకు నమోదైన వర్షపాతం వివరాలు అత్యధికంగా శంఖవరం మండలంలో 36.4 మి.మీ. వర్షపాతం, కోటనందూరు మండలంలో 12.2 మి.మీ. వర్షపాతం, తుని మండలంలో 9.2 మి.మీ. వర్షపాతం, రౌతులపూడి మండలంలో 27.6 మి.మీ. వర్షపాతం, ఏలేశ్వరం మండలంలో 3.8 మి.మీ. వర్షపాతం, జగ్గంపేట మండలంలో 18.6 మి.మీ. వర్షపాతం, కిర్లంపూడి మండలంలో 5.2 మి.మీ. వర్షపాతం, ప్రత్తిపాడు మండలంలో 6.0 మి.మీ. వర్షపాతం, తొండంగి మండలంలో 7.0 మి.మీ. వర్షపాతం, పెద్దాపురం మండలంలో 32.4 మి.మీ. వర్షపాతం, గండేపల్లి మండలంలో 32.2 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో భాగంగా తెలిపింది.

## దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించిన జగ్గిరెడ్డి



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మంగళవారం సంభవించిన ఈదురుగాలులతో కూడిన వర్షం వలన మండలంలోని అంకంపాలెం నార్కేడ్ మిల్లి గ్రామాలలో దెబ్బతిన్న అరటి పంటలను ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా బాధ్యత తీసుకుంటున్నాను. ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వలన సంక్షేమ పథకాలు అందించడానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందిస్తామన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండిస్తున్న పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతినడం చాలా బాధాకరమని, రైతుల వెంటే వైసీపీ ప్రభుత్వ ఉంటుంది అని అన్నారు. ఆయన వెంట సర్పంచ్ పాల నాగేశ్వరరావు, గారపాటి గంగారాం చౌదరి, రైతులు ఉన్నారు.

# కాపులకు వెన్నుపోటు పొడిచిన వైసీపీని ఓడించండి

### -రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి జేఏసీ

**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బూరుగుపూడి మాజీ ఎంపీటీసీ పాఠం శెట్టి రవి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశంలో కాపు రిజర్వేషన్ ఉద్యమ నేత, రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ, కాపు జేఏసీ నాయకత్వంలో ఉద్యమం చేసి సాధించుకున్న ఫలాలు నేడు కాపు కులాలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. బడ్జెట్‌లో రూ.2వేల కోట్ల కేటాయింపు, ఐదు శాతం ఈ.డబ్ల్యూ. ఎస్, రిజర్వేషన్ ఫలాలు అందడం లేదన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిదేనని పార్లమెంటు సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం ప్రకటించినా,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనిరాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం బాధాకరమని ఆయనన్నారు. హైకోర్టు గాని, సుప్రీంకోర్టు గాని, కేంద్రం ప్రభుత్వం గానీ కాపురిజర్వేషన్ అంశాన్ని వ్యతిరేకించలేదని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని రామకృష్ణ ప్రశ్నించారు ? ఏ రకంగా జగన్మోహన్ రెడ్డిని నమ్మాలిని, ఒక జాతి పోరాడి సంపాదించిన రిజర్వేషన్ తీసేయటం అనేది. చాలా దుర్మార్గ చర్యని రామకృష్ణ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాపు సమాజానికి, పౌర సమాజానికి ఆకుల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై ఉద్యమం చేసి, ఉద్యమ ఫలితంగా ఆ రోజున ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాపులకి 5% రిజర్వేషన్ ఇచ్చి, కేంద్రానికి నివేదిక పంపించడం జరిగింది. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం,కాపు కార్పొరేషన్కు ప్రతిసంవత్సరం1000 కోట్ల రూపాయలు, బడ్జెట్లో కేటాయించడం జరిగిందన్నారు. కాపులకి విదేశీ విద్య ఏర్పాటు చేయటం జరిగింది. 10 లక్షల రూపాయలు విదేశీ విద్య కోసం, కాపు



విద్యార్థులకు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. కాపు భవనాలు 500 పై చిలుకు భవనాలు ఏర్పాటు. చేయుట జరిగిందన్నారు. అవి నిర్మాణంలో ఉన్నాయన్నారు. కాపు కులాలకు లక్ష రూపాయలు సబ్సిడీతో 2 లక్షల రూపాయలు రుణ సదుపాయం కల్పించడం జరిగిందని ఆకుల రామకృష్ణ గుర్తు చేశారు. జిల్లాల పునర్విభజనలో జిల్లాలకు శ్రీకృష్ణదేవరాయలు, వంగవీటి మోహన్ రంగారావు, కన్నెగంటి హనుమంతు, పెరియర్ రామస్వామి, కూర్మా వెంకట రెడ్డి నాయుడు మొదలగుకాపు నేతల పేర్లు ఒక్కటి కూడా పెట్టకుండా తీవ్ర నిర్లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్యం రాక ముందు కాపులు అనుభవించిన బీసీ రిజర్వేషన్లు నేడు అందకపోవడంపై కాపు సామాజిక వర్గం తీవ్ర ఆవేదనలో ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సమావేశాల్లో 20 24 ఎన్నికలు మేనిఫెస్టోలోసెలవిచ్చారని, ఆ లెక్కన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ప్రకారం 30 వేల ఉద్యోగాలు కాపులు కోల్పోయారని, మెడిసిన్, ఇంజనీరింగ్, తదితర ఉన్నత విద్యల్లో అవకాశాలు కాపు యువత కోల్పోయిందని ఆకుల రామకృష్ణ విమర్శించారు. ఉద్యోగులను ఈ.డబ్ల్యూ.ఎస్. కేటగిరిలో 5% రిజర్వేషన్ కల్పిస్తూ, చేసిన యాక్ట్ నెం-14/2019 అమలు చేస్తూ, 08-03-2019 సంవత్సరంలో జారీ చేసిన జీవో నెం-45/2019 ఆపివేసి, కాపు యొక్క ఆలోచనను ఆశయాలను తుంగలో తొక్కారని రామకృష్ణ విమర్శించారు, ఎస్సీ బీసీ, ఎస్టీ మైనార్టీ వర్గాలు ఆలోచించి ఓటు వేయాలని, రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చిన, జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని, ఎన్డీఏ బలపరిచిన కూటమి అభ్యర్థులు గెలిపించాలని రామకృష్ణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాపు కౌలు రైతులకు. రైతు భరోసా తీసివేసి, కులవివక్షతకు శ్రీకారం చుట్టిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణ సౌకర్యానికి జగన్ మోహన్ రెడ్డి మంగళం పాడారన్నారు మెగా డీఎస్సీ అన్నారు. దగా డిఎస్సి చేశారు. టైటిల్ డి డి యాక్ట్ పెట్టి, రైతులు భూములు లాక్కోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కపట ప్రయత్నం చేస్తుందన్నారు ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాజధాని లేని రాష్ట్రాన్ని. చేశారన్నారుమ పోలవరం ప్రాజెక్టు ఊసే లేదన్నారు.మనకు మేలు చేసే వారినే గెలిపించుకోవాలని,, తద్వారా రాష్ట్ర అభివృద్ధిలో దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, కాపు సామాజిక వర్గం, పౌర సామాజిక వర్గం గుర్తించి, ఎన్డీఏ కూటమిఅభ్యర్థులకు, సైకిల్ గుర్తు- గాజు గ్లాసు-, కమలం గుర్తులపై ఓట్లు వేసి, అఖండ టిడిపి మెజార్టీ తో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన జగ్గంపేట నియోజకవర్గఅభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్యోతుల నెహ్రూ కి సైకిల్ గుర్తుపై, కాకినాడ పార్లమెంటు ఉమ్మడి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్నతంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆకుల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాపు రాష్ట్ర జేఏసీ నాయకులు, ఆరేటి ప్రకాష్ వాసిరెడ్డి ఏసుదాసు, వేమన శ్రీనివాస్ రావు, ములగాల శ్రీనివాసరావు, సిద్ధ నూకరాజు, సురేష్ నాయుడు, కూరాకుల చినబాబు , త్రినాధ రావు తిరుమల రావు, బావిశెట్టి ప్రసాద్, యర్రం శెట్టి సాయిబాబు, గోపిశెట్టి రామచంద్రుడు, పాల్గొన్నారు.

## అవినీతి అరాచక అసమర్థ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కూటమిని మళ్ళీ రప్పిద్దాం

### - చిడతాని మోహన్‌రావు, పాటి చలపతిరావు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం కన్నాయిగూడెం పంచాయతీలోని సీతంపేట గ్రామంలో జనసేన, బిజెపి, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి రంపచోడవరం నియోజకవర్గ అభ్యర్థిని శ్రీమతి శిరీష దేవి అలాగే అరకు పార్లమెంట్ అభ్యర్థిని కొత్తపల్లి గీత ను వీళ్ళ గుర్తులు సైకిల్ మరియు కమలం పువ్వు గుర్తులు పై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే ఎన్డీఏ కూటమి యొక్క మేనిఫెస్టోను ఇంటింటికి వివరించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి జరగాలంటే ప్రతిఒక్కరు టీడీపీ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని, విజన్ వున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొమ్ము వెంకటేష్, తోట రమేష్, తంతరపల్లి రవి, మహేష్ కొమ్ము, సాయికిరణ్ కొమ్ము, నాగేశ్వరరావు కొమ్ము, వెంకన్న బాబు కొమ్ము, తోట సత్తయ్య, కొమ్ము రమణయ్య, నిమ్మగడ్డ సతీష్, నిమ్మగడ్డ జోగేశ్వరరావు, సైదులు, రెడ్డీబోయిన సతీష్, పెన్నిబోయిన వీరభద్రస్వామి, తెలుగు యువత నాయకులు పాటి సంపత్, ఐటిడిపి చాంపియన్ బాచినేనీ శ్రీకాంత్, ఎటపాక తొమ్మిదో వార్డ్ నెంబర్ అలవాల వెంకట్రావు, దాడి ప్రవీణ్, దాడి రామకృష్ణ, సగుర్తి ప్రసాద్, దాడి దామోదర్‌రావు, కొత్తురుతి సత్యనారాయణ, కొర్రపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మూలారెడ్డి జయంతి వేడుకలు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి జయంతి వేడుకలను అనపర్తి నియోజకవర్గం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రామవరం గ్రామంలో మూలారెడ్డి కుటుంబ సభ్యులు అందరూ కలిసి మూలారెడ్డీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసారు. మూలారెడ్డి జయంతి పురస్కరించుకొని ఆయన తనయుడు ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు, రొట్టెలు అందజేశారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నా తండ్రిగారు అయిన నల్లమిల్లి మూలా రెడ్డి వారి 83వ జయంతి సందర్భంగా మూలా రెడ్డి గారి అభిమానులు ఎన్నికల కోడ్ నిబంధనాలను అనుసరించి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, సుదీర్ఘకాలం సుమారు 50 సంవత్సరముల పాటు ఈ ప్రాంత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుని ఈ ప్రాంత ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడు మూలారెడ్డి అని అన్నారు. నా తండ్రి ఆశయాలను, ఆశలను కొనసాగించడం నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శెట్టిబలిజలకు అండగా ఉంటాం...

- -శెట్టిబలిజలు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం
- -పిఠాపురం నియోజకవర్గ శెట్టిబలిజ సంక్షేమ సంఘం




పిఠాపురం, మేజర్ న్యూస్ : శెట్టి బలిజలకు అండగా ఉంటామని, శెట్టిబలిజ వర్గీలంతా ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని పిఠాపురం నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం నాయకులు తెలిపారు. స్థానిక సూర్యరాయ గ్రంధాలయ హాలు నందు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ నియోజకవర్గ సంఘ అధ్యక్షుడు మేడిశెట్టి ఉమా మాట్లాడుతూ... అందరికీ అండగా నిలబడి అన్ని విషయాలను తోడుగా ఉండేందుకే సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేసి ముందుకు తీసుకెళుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గంలో ఉన్న శెట్టిపల్లి జలందరికీ సంఘం తరపున అండగా ఉంటామని అన్నారు. సంఘం సెక్రటరీ పితాని కాశీ విశ్వనాథ్, సంఘం ట్రెజరర్ కండేపల్లి ఆనంద శేఖర్ మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గస్థాయి శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించామని, నియోజకవర్గంలో ఉన్న శెట్టిబలిజలకు ఎటువంటి ఆపద వచ్చినా వారికి అండగా నిలవడమే మా సంఘం యొక్క ముఖ్య ఉద్దేశమని, మా సంఘం ఎటువంటి పార్టీలతోనూ సంబంధం లేదని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లి పిఠాపురం నియోజకవర్గ శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. శెట్టిపల్లి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మేడిశెట్టి ఉమా, ఉపాధ్యక్షుడిగా పితాని ప్రేమానందం, సెక్రటరీగా పితాని కాశీ విశ్వనాథ్, జాయింట్ సెక్రటరీగా వాసంశెట్టి సూర్యప్రకాష్, ట్రెజరర్ గా కండెపల్లి ఆనంద్ శేఖర్ ఎన్నుకోబడ్డారు. మరి కొంతమందిని సభ్యులుగా ఎన్నుకున్నారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండేటి చిట్టిబాబు భారీ ర్యాలి



**పి.గన్నవరం,మేజర్‌న్యూస్ :** పి.గన్నవరం అసెంబ్లీ కి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న కొండేటిచిట్టిబాబుఅలాగే అమలాపురం పార్లమెంట్‌కుపోటీ చేయుచున్న జంగా గౌతమ్ పి.గన్నవరం మండలంలో విస్తృతంగా ప్రచారం చేసారు. రాష్ట్రంలోను అలాగే కేంద్రంలోనూ కాంగ్రెస్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కేంద్రంలో కాంగ్రెస్ రాగానే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా తీసుకువస్తామని తెలియజేసారు. మండుటెండలో కూడా ఎండను లెక్కచేయకుండా ఓటర్లను తమకు ఓట్లు వేయాలని కాంగ్రెస్‌ను గెలిపించి పి.గన్నవరం నియోజకవర్గంఅభివృద్ధిలోపాలు పంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రయంలో మెంబెర్ గిడుగు రుద్రరాజు, ఎ.పి. వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ శివన్నారాయణ, ఎ.పి. రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు మహమ్మద్ ఆరిఫ్, స్టేట్ ఎస్,సి, సెల్ ఉపాధ్యక్ష్యులు వెంకటేశ్వర రావు, అంబాజీపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష్యులు నెల్లి వెంకట రమణ, మామిడికుదురు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష్యులు అప్పన రామకృష్ణ ,పి.గన్నవరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష్యులు చిట్టాల రామ జోగేశ్వర రావు మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేసారు.

## ప్రజల ఆస్తులను కైంకర్యం చేయటానికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

- -ప్రజల ఆస్తులకు రక్షణ కరువు
- -ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు చేస్తాం
- -ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తులను కైకర్యం చేయటానికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకుని వచ్చారని, మన ఆస్తులు మన చేతిలో ఉండవని, ప్రజల ఆస్తులకు రక్షణ కరువవుతుందని ప్రజల ఆస్తులను దోచుకోవడానికి సిద్ధమవుతున్న వైసిపి ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రం నుండి తరిమి కొట్టాలని అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బిక్కవోలు మండలం, కాపవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జోరు వర్షమును సైతం లెక్కచేయక గ్రామస్తులు నల్లమిల్లికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాపురం గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరణ నా జీవితంలో మరువలేనని, ముఖ్యంగా మహిళలు, యువత, గ్రామ ప్రజలు యావన్మంది వర్షం కురుస్తున్న నాకు మద్దతుగా నిలిచి స్వాగతం పలికారని అన్నారు. ఈ గ్రామములో గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గత ఐదు సంవత్సరముల నుండి ఈ గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని, అధికారం చేపట్టిన తదుపరి భవిష్యత్తులో ఈ గ్రామన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ వల్ల ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, ఎవరి ఆస్తులకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడుతుందని, ముఖ్యంగా ప్రజల ఆస్తులను కైకర్యం చేయటానికి కంకణం కట్టుకున్నారని అన్నారు. ఎవరైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి ప్రశ్నిస్తే ఉంటే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని సాకులు చెబుతున్నారని, ఈ యాక్టుకు కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని నల్లమిల్లి అన్నారు. అధికార వైసిపి పార్టీ లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తుందని అన్నారు. దస్తావేజులనుసైతంఇవ్వకుండా జిరాక్స్ కాపీలను ఇస్తామంటున్నారని, ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఎందుకు నమ్ముతారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని, ప్రజలకు అండగా నిలుస్తామని రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే 12,13 తేదీల్లో పత్రికల్లో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

### -వార్త పత్రికలు ఎమ్‌సిఎమ్‌సి ఉత్తర్వుల మేరకు మాత్రమే అటువంటి ప్రకటనలు ప్రచురించాలి

### -తూర్పు గోదావరి జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : మే 13 వ తేది సోమవారం జరగనున్న సాధారణ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు గాని, ఇతరులు గాని వారికి సంబంధించిన ఎన్నికల రాజకీయ ప్రయోజనం నేపథ్యంలో ప్రింట్ మీడియా (వార్తాపత్రికల)లో మే 12 , 13 తేదీలలో జారీ చేసే ప్రచార ప్రకటనలు మీడియా పర్యవేక్షణా మరియు మీడియా ధ్రువీకరణ (ఎమ్ సి ఎమ్ సీ) విభాగం నుండి ముందస్తు అనుమతి పొందాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మే 12, 13వ తేదీలలో వార్తాపత్రికల్లో (ప్రింట్ మీడియాలో) ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు లేదా ఎవరైనా సరే ఎన్నికల రాజకీయ ప్రయోజనం కోసం ప్రచార ప్రకటనలు ప్రచురించుకోవాలంటే రెండు (2) రోజులు ముందుగా అనుమతి పొందడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ) " ని సంప్రదించి దరఖాస్తులు అందజేసి వారికి కావలసిన అనుమతులు ముందస్తుగా పొందాలని తెలియ చేశారు. అలాగే వార్తాపత్రికలు( ప్రింట్ మీడియా) యాజమాన్యం కూడా ఈ విషయం గమనించి వారి పత్రికలలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల, ఇతరులు మే 12 , 13 తేదీల్లో ఇచ్చే రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రచురించే ముందు తప్పనిసరిగా ఎం సి ఎం సి నుండి పొందిన అనుమతి ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించిన తదుపరి మాత్రమే వారి పత్రికలలో ఆయా ప్రకటన లు ప్రచురించాలని తెలియ చేశారు. కావున తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులు తమ రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతులు పొంది, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని, జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులను కోరడం జరిగింది.

## ఎరుకల సంక్షేమానికి కృషి చేస్తా

- - పంతం నానాజీ హామీ
- - వైసిపి కి గుడ్ బై చెప్పి జనసేనలో చేరిన ఏకలవ్య ఎరుకల సంఘం
- - జిల్లా అధ్యక్షుడు గాడా సుబ్బారావు ఆధ్వర్యంలో 50 మంది పంతం నానాజీ సమక్షంలో చేరిక



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రమణయ్యపేట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మాచవరపు సత్యనారాయణ ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామం పేట కాలవగట్టుకు చెందిన జిల్లా ఏకలవ్య ఎరుకుల సేవా సంఘం అధ్యక్షుడు గాడ సుబ్బారావు ఆ సంఘ సభ్యులు 50 మందితో వైసిపి పార్టీకి గుడ్ బై చెప్పి జనసేన కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) సమక్షంలో గుడారిగుంట రాధానగర్ తన నివాసం వద్ద జనసేన పార్టీలోకి చేరారు. జనసేన కండువాలు వేసి నానాజీ వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ రాక్షస పాలన పోవాలని, వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఒక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా మీ అందరికీ పని చేస్తానని, ఎరుకల సంక్షేమానికి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎల్‌ఐసి అధికారుల మోసాలను అరికట్టాలి

### -శ్రీదేవి ఎంటర్‌ప్రైజెస్ అధినేత జిలాని డిమాండ్



సామర్లకోట, మేజర్ న్యూస్ : జీవన్ అభయ్ పథకం క్రింద పెద్దాపురం ఎల్‌ఐసీ కార్యాలయంలో జమచేసిన సొమ్మును ఉపసంహారణ పెట్టుకోగా సుమారు రూ. 1.50 లక్షలు సొమ్మును అధికారులు కాజేసి అన్యాయం చేశారని, ఆ సొమ్మును తనకు ఇప్పించే ఏర్పాటు చెయ్యాలని, ఎల్‌ఐసి అధికారుల మోసాలనుంచి ఖాతాదారులను కాపాడాలని సామర్లకోట కు చెందిన శ్రీదేవి ఎంటర్ ప్రైజెస్ యజమాని ఎస్ కె జిలాని పత్రికా ముఖంగా కోరారు.బుధవారం స్థానిక మెహర్ కాంప్లెక్స్ లోని ఆయన షాప్ లో మీడియా సమావేశంలో పెద్దాపురం ఎల్‌ఐసీ కార్యాలయం అధికారుల ద్వారా మోసపోయిన అంశాలను వివరించారు.పింఛను పథకం క్రింద 189 పాలసీగా జీవన్ అభయ్ పాలసీని (పాలసీ నంబర్ 808637704) ను 2016 సంవత్సరం లో పెద్దాపురం ఎల్‌ఐసీ బ్రాంచిలో కట్టినట్టు చెప్పారు.తన పేరిట రూ. 10 లక్షలు,తన భార్య పేరుతో మరో రూ. 10 లక్షలు చెల్లించగా దాని వడ్డీని డిసెంబర్ 1వ తేదీన రూ. 1.50 లక్షలు వరకూ అధికారులు చెల్లిస్తూ వచ్చారన్నారు. ఇలా ఉండగా తన వ్యాపార అవసరాల దృష్ట్యా నేను, నా భార్య కార్యాలయానికి వెళ్లి మా పాలసీని సరేండర్ చేసి నగదు ఉపసంహారణ చేసుకుంటున్నట్లు కార్యాలయ ఏవో సుబ్రహ్మణ్యం ను సంప్రదించగా ఆయన కొన్ని ఫారాలు ఇచ్చి వాటిని పూర్తిచేసి ఇవ్వమని చెప్పగా తాము అలా చేసామన్నారు.అయితే నగదు విత్ డ్రా లో కేవలం తాము డిపాజిట్ చేసిన సొమ్ము ఇచ్చారు తప్ప తమకు రావాల్సిన సుమారు రూ. 1.50 లక్షలు వడ్డీ సొమ్ము రాలేదన్నారు.దానితో ఏవో సుబ్రహ్మణ్యం ను కలవగా వడ్డీ సొమ్ముకు మరలా తమనుంచి లెటర్ తీసుకుని వారం తరువాత రమ్మని చెప్పారన్నారు.తదుపరి వెళితే సర్వర్ ఇబ్బందులున్నాయి మరలా వారం రోజుల్లో రమ్మని చెప్పారన్నారు.ఇలా మూడు నెలలు తిప్పుకుని ఈ సమస్య ఇక్కడ పరిష్కారం కాదని చెబుతూ రాజమండ్రి మోరంపూడి లో ఉన్న ప్రధాన కార్యాలయానికి వెళ్ళమని చెప్పి ఒక లెటర్ ఇవ్వగా అక్కడికి వెళ్లి మేనేజర్ ను కలిసామన్నారు.అయితే సమస్య ఇక్కడ లేదని పెద్దాపురం బ్రాంచి లోనే మీ సొమ్ము అవకతవకలు జరిగినట్టు చెబుతూ అక్కడే తెల్చుకోమని పంపించారన్నారు. మరలా పెద్దాపురం బ్రాంచికి వెళ్లి అధికారి సుబ్రహ్మణ్యం ను కలవగా మీరు అన్ని పత్రాలపైనా సంతకాలు చేశారు, మీకు ఎలాంటి సొమ్ము రాదనీ చెప్పి దాటేస్తున్నారని భాధితులు జిలాని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు రావాల్సిన సొమ్ముకోసం 5 నెలలుగా తిరుగుతున్నా న్యాయం జరగ నందున పత్రికా ముఖంగా గోడు వెళ్ళబుచ్చినట్లు చెప్పారు. ఎల్‌ఐసి మోసాలను ఖాతాదారులు ఎప్పటికప్పుడు గమనించాలని ఈ సందర్భంగా ఖాతాదారులకు జిలాని విజ్ఞప్తి చేశారు. కొన్నిచోట్ల ఏజెంట్లు మోసాలకు పాల్పడుతుంటే కొన్నిచోట్ల అధికారులు కూడా ఇదే వైఖరి అవలంబిస్తున్నారని ఆయన తెలిపారు. తనకు జరిగిన అన్యాయాన్ని సమాచార చట్టం ద్వారా సేకరించి ప్రధాన కార్యాలయానికి పోలీసులకు ఫిర్యాదు చేస్తారని తెలిపారు.